ప్రజల మాట ప్రగతి బాట

బెల్లంపల్లి నియోజకవర్గం



# ప్రజా ఆశీర్వాద సభకు తరలిన గులాబీ దండు



తాండూర్: తాండూర్ నుంచి కేసీఆర్ సభకు తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



భీమిని నుంచి సీఎం సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు

బెల్లంపల్లి, నవంబర్ 8: బెల్లంపల్లి పట్టణంలోని తిలక్‌స్టేడియం ఆవరణలో బుధవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన వారితో గులాబీమయంగా మారింది. బెల్లంపల్లి మున్సిపాలిటీ 34 వార్డులు, బెల్లంపల్లి, తాండూర్, కాసిపేట, భీమిని, కన్నెపల్లి, నెన్నెల, వేమనపల్లి మండలాల నుంచి పెద్ద ఎత్తున సభకు తరలివచ్చారు. దీంతో స్టేడియం నిండిపోగా బయట నుంచి కేసీఆర్ ప్రసంగం వినడం కనిపించింది. మార్కెట్ ఏరియా నుంచి పాత బస్టాండ్ మీదుగా కన్నాల ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు ప్రజలతో కిక్కిరిసిపోయింది. సభా ప్రాంగణంలో ధూంధాం కళాకారులు పాడిన పాటలు ఆకట్టుకున్నాయి. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ఒక్కొక్కటిగా పాటల రూపంలో ప్రజలకు సమగ్రంగా వివరించారు.



నెన్నెల మండలం నుంచి..



కాసిపేట : సోమగూడెం నుంచి తరలివెళ్తున్న సర్పంచ్ ప్రమీలాగౌడ్, మహిళలు

**తాండూర్ మండలం నుంచి..**

తాండూర్, నవంబర్ 8 : బెల్లంపల్లిలోని తిలక్ స్టేడియంలో బుధవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ఆశీర్వాద సభకు తాండూర్ మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ప్రజలు వివిధ వాహనాల్లో పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దత్తుమూర్తి, మహిళాధ్యక్షురాలు దాగాం శంకరమ్మ వైస్ ఎంపీపీ దాగాం నారాయణ, రైతు బంధు సమితి అధ్యక్షుడు దత్తాత్రేయరావు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్.మహేందర్‌రావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పురుషోత్తంగౌడ్, మాజీ జడ్పీటీసీ మంగపతి సురేశ్ బాబు ఆధ్వర్యంలో నాయకులు, యువకులు, మహిళలు, కార్మికులు పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీగా, ఇతర వాహనాల్లో బయలుదేరి వెళ్లారు.

**నెన్నెల మండలం నుంచి..**

నెన్నెల, నవంబర్ 8 : బెల్లంపల్లి సభకు నెన్నెల మండలం నుంచి పెద్దసంఖ్యలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు తరలివెళ్లారు. ఎంపీపీ రమాదేవి, జడ్పీటీసీ శ్యామల, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సాగర్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రైతులు, మహిళలు తరలివెళ్లారు.

**కన్నెపల్లి మండల నుంచి..**

కన్నెపల్లి, నవంబర్ 8 : బెల్లంపల్లి సభకు కన్నెపల్లి మండలం నుంచి బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వాహనాల్లో తరలివెళ్లారు. కన్నెపల్లి జడ్పీటీసీ కౌటారపు సత్యనారాయణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సాయిని రంగారావు, యువజన సంఘం అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సభకు తరలి వెళ్లారు.

**భీమిని మండల నుంచి..**

భీమిని, నవంబర్ 8 : బెల్లంపల్లి సభకు భీమిని మండలంలోని బీఆర్‌ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మార్కెట్ కమిటీ చైర్మన్ బోనగిరి నిరంజన్ గుప్తా ఆధ్వర్యంలో వాహనాలు, బైక్‌లపై తరలివెళ్లారు.

**కాసిపేట మండలం నుంచి..**

కాసిపేట, నవంబర్ 8 : బెల్లంపల్లి సభకు కాసిపేట మండలంలోని ఆయా గ్రామాల నుంచి మహిళలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్మికులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాగౌడ్, జాడి ప్రమీలా, సల్మా, ఊరగొండ జ్యోతి, వొడ్నాల సత్యనారాయణ, చంద్రగౌడ్, విజయ్, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



కన్నెపల్లి నుంచి సీఎం సభకు వెళ్తున్న ప్రజలు, నాయకులు



తాండూర్: బుగ్గ దేవస్థానం చైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి ఆధ్వర్యంలో బోయపల్లి నుంచి వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## సీపీఐ నుంచి బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబర్ 8: సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మామిడాల రాజేశం, తాండూర్ మండల కార్యదర్శి సాలిగామ సంతోష్ ఆధ్వర్యంలో తాండూర్ మండలంలోని రాజీవ్‌నగర్, బోయపల్లి, చంద్రపల్లి, తాండూర్, ఐబీ, సుభద్ర కాలనీ, మాదారానికి చెందిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య నివాసంలో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టకాలంలో ఉన్న వారిని ఆదుకోవడమే తన నైజమని తెలిపారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని తెలిపా రు. పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ దుర్గం చిన్నయ్య గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సుబ్బ దత్తుమూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సల్వాజీ మహేందర్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గట్టు సంతోష్‌కుమార్, రాజీవ్‌నగర్ సర్పంచ్ క్రిస్టఫర్, టీబీజీకేఎస్ నాయకుడు రామారావు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లాలో 17 నామినేషన్‌లు దాఖలు

నస్పూర్, నవంబర్ 8 : జిల్లాలో బుధవారం 17 నామినేషన్‌లు దాఖలైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో ప్రజా రాజ్యా సమితి పార్టీ అభ్యర్థి మహేశ్ రెండు సెట్లు, స్వతంత్ర్య అభ్యర్థి జుమ్మిడి గోపాల్, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి సోగాల సంజీవ్, తెలంగాణ రాజ్య సమితి అభ్యర్థి వడ్ల కొండం రాజం నామినేషన్లను రిటర్నింగ్ అధికారి సిడం దత్తుకు దాఖలు చేశారు. మంచిర్యాల నియోజకవర్గంలో స్వతంత్ర్య అభ్యర్థి వెంకటేశ్వర్లు, బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి తోట శ్రీనివాస్, యుగ తులసీ పార్టీ అభ్యర్థి సొల్ల సందీప్, స్వతంత్ర అభ్యర్థి రంగు మల్లేశం, నయీం పాషా, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థి గొర్లపల్లి సురేశ్ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి, మంచిర్యాల ఆర్డీవో రాములుకు అందజేశారు. బెల్లంపల్లి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా కొండగుర్ల వేద ప్రకాశ్, ధర్మసమాజ్ పార్టీ అభ్యర్థిగా జంగపెల్లి రామస్వామి 3 సెట్లు, స్వతంత్ర్య అభ్యర్థిగా పెరుగు రవీందర్ 2 సెట్లు నామినేషన్లు ఎన్నికల అధికారి రాహుల్‌కు దాఖలు చేసినట్లు తెలిపారు.

## ఓటు హక్కును వినియోగించుకోవాలి

దండేపల్లి, నవంబర్8:రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఆర్డీవో శేషాద్రీ అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో బుధవారం డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కళాజాత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రమేశ్, శ్రీనివాస్, రవీందర్, రవికుమార్, సత్యనారాయణ, నాగలక్ష్మి, సమీరా, లచ్చన్న, రాజా, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దండారీ దర్బార్..

- దండేపల్లి మండలం గుడిరేవు వద్ద పద్మల్‌పురి కాకో ఆలయంలో ఆదివాసుల మొక్కులు
- ప్రత్యేక పూజలు చేసిన సీపీ రెమా రాజేశ్వరి, మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి, నాయకులు



గుస్సాడీ నృత్యాలు చేస్తున్న ఆదివాసీలు



కాకో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తున్న సీపీ రెమా రాజేశ్వరి



పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి, నాయకులు విజిత్‌రావు

దండేపల్లి, నవంబర్ 8: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గుడిరేవు గోదావరి నది ఒడ్డున ఉన్న పద్మల్‌పురి కాకో(ఏత్మాసార్) ఆలయంలో బుధవారం నిర్వహించిన గుస్సాడి దర్బార్‌కు భక్తులు పోటెత్తారు. గోదావరి జలాలు, కానుగ నూనెలో తయారుచేసిన గారెలను నైవేద్యంగా సమర్పించి పూజలు చేశారు. కొత్తగా పెళ్లయిన జంటలకు అమ్మవారి ముందు భేటీ ఉంచారు. కొత్తకోడళ్లను అమ్మవారికి పరిచయం చేయించారు. సామూహికంగా విందు భోజనాలు ఆరగించారు. ఉమ్మడి రాష్ట్రంతో ఇతర రాష్ట్రాలు ఆదివాసులు వేలాదిగా తరలివచ్చారు. దండారి, గుస్సాడీ నృత్యాలు ఆకట్టుకున్నాయి.

**సంప్రదాయాలను కాపాడుకోవాలి : సీపీ రాజేశ్వరి**

ఆదివాసీలు సాంస్కృతి, సంప్రదాయాలు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని రామగుండం సీపీ రెమా రాజేశ్వరి అన్నారు. పద్మల్‌పురి కాకో ఆలయంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం గుస్సాడీలను సన్మానించారు. మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి, యువ నాయకులు విజిత్‌రావుతో కలిసి కాకో అమ్మవారిని దర్శించుకున్నారు. కుమ్రంభీం వర్ధంతిని అధికారికంగా ఘనంగా నిర్వహించడంతో పాటు జోడేఘాట్‌ను అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. మైదాన గిరిజనుల కోసం ప్రతి తండాను గ్రామ పంచాయతీలుగా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ కృష్ణ, ఎస్ఐ ప్రసాద్, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ గురువయ్య, వైస్ ఎంపీపీ అనిల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు చుంచు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ కుడిమెత సోము, మాజీ సర్పంచ్ చిట్ల మంజుభార్గవి, రాయి సెంటర్ జిల్లా సభ్యుడు పెందురు రాంప టేల్, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు పుర్క బాపు రావు, పర్ధాన్ సంఘం జిల్లా అధ్యక్షుడు అడాయి కాంతారావు, తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కన్నాక జంగు, ఆదివాసీ నాయకులు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులున్నారు.



నైవేద్యాలు తయారుచేస్తున్న భక్తులు